క్లుప్తంగా

దరఖాస్తు చేసుకోవాలి

చిలుకూరు : ఇళ్ల క్రమబద్ధీకరణకు ఈ నెల 30వ తేదీ వరకు అర్హత కలిగిన వారు మీ సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవచ్చని తహసీల్దార్ రాజేశ్వరి సూచించారు. బుధవారం చిలుకూరు తహసీల్దార్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. 2020 జూన్ 2లోపు ప్రభుత్వ భూమిని 125 గజాల్లోపు ఆక్రమించుకొని ఇళ్లు నిర్మించుకున్న వారు మాత్రమే అర్హులని తెలిపారు. సమావేశంలో డిప్యూటీ తహసీల్దార్ కరుణశ్రీ, ఆర్ఐలు మంజుల, సీతయ్య తదితరులు ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత



గొడ్డేటి మధులత చిత్రపటానికి నివాళులర్పిస్తున్న స్నేహితులు

నేరేడుచర్ల : మండలంలోని ముకుందాపురం గ్రామానికి చెందిన గొడ్డేటి రామయ్య కుమార్తె మధులత ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందింది. దీంతో 1996- 97 విద్యాసంవత్సరంలో రామయ్యతో పాటు పదవ తరగతి కలిసి చదువుకున్న పూర్వ విద్యార్థులు బుధవారం బాధిత కుటుంబానికి రూ.15 వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో మిత్రులు ఐతబోయిన రాంబాబుగౌడ్, కొన వెంకన్న, పల్లె భాస్కర్, జానకిరాములు, వెంకన్న, గోవర్ధన్ తదితరులు ఉన్నారు.

వైఎస్సార్‌టీపీ అధ్యక్షుడిగా కుక్కడపు ఉపేందర్‌గౌడ్



నేరేడుచర్ల : వైఎస్సార్ తెలంగాణ పార్టీ నేరేడుచర్ల పట్టణ అధ్యక్షుడిగా నేరేడుచర్లకు చెందిన కుక్కడపు ఉపేందర్ నియమితులయ్యారు. ఈమేరకు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు జల్లెపల్లి వెంకటేశ్వర్లు బుధవారం ఉపేందర్‌కు నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉపేందర్ మాట్లాడుతూ పట్టణంలో పార్టీ బలోపేతానికి తన వంతు కృషిచేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

16న కోదాడలో ఆత్మీయ సమ్మేళనం

కోదాడ : కోదాడలో ఈ నెల 16న జరిగే బీఆర్ఎస్ పట్టణ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ నాయకులు కోరారు. బుధవారం 16వ వార్డులో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. అదే విధంగా పట్టణంలోని 20, 28 వార్డులలో ఇన్‌చార్జ్‌లు శ్రావణ్, రాములు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో పార్టీ నాయకుడు ఆవుల రామారావు మాట్లాడారు. ఆయా కార్యక్రమాల్లో నాయకులు కల్లూరి పద్మజ, ఈదుల కృష్ణయ్య, గడ్డం సూర్యారెడ్డి, బుడిగం నరేష్, కోటేశ్వరరావు, ఖాజామొయినొద్దీన్, పుల్లారావు, కర్ల కాంతారావు, మధు, తోట కిరణ్, సైదులు, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

పేద కుటుంబానికి చేయూత

గరిడేపల్లి : మండలంలోని కల్మలచెరువులో పేద కుటుంబానికి చెందిన అబ్దుల్ జానీపాష, అమినాబీలకు నేరేడుచర్ల లయన్స్‌క్లబ్ సభ్యులు బుధవారం సర్పంచ్ మూలగుండ్ల విజయ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం, నిత్యావసర సరుకులు అందజేశారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు యడవల్లి సత్యనారాయణరెడ్డి, చల్లా ప్రభాకర్‌రెడ్డి, రామస్వామి, రామకృష్ణ, లక్ష్మారెడ్డి, రమేష్ పాల్గొన్నారు.

టీఎస్‌పీఎస్సీ ముట్టడిని జయప్రదం చేయాలి

మఠంపల్లి : పరీక్ష పేపర్ల లీకేజీలకు కారణమైన టీఎస్‌పీఎస్సీని ప్రక్షాళన చేయాలని, ఆ బోర్డు చైర్మన్‌ను తొలగించాలనే డిమాండ్‌తో ఈనెల 6న పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో చేపట్టనున్న టీఎస్‌పీఎస్సీ ముట్టడిని జయప్రదం చేయాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.చందర్‌రావు బుధవారం కోరారు. ప్రశ్నపత్రాల లీకేజీపై సీబీఐ, సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఆ సంఘం నాయకులున్నారు.

ఐఎన్‌టీయూసీ నూతన కమిటీ ఎన్నిక

హుజూర్‌నగర్‌రూరల్ : అసంఘటిత రంగ కార్మికులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భరోసానిచ్చే సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టాలని ఐఎన్‌టీయూసీ నియోజకవర్గ అధ్యక్షుడు బెల్లంకొండ గురవయ్య డిమాండ్ చేశారు. బుధవారం మండల పరిధిలోని వేపలసింగారంలో ఆ సంఘం అనుబంధ ఎలక్ట్రీషియన్ యూనియన్ నాయకులు ఇనుగుర్తి పిచ్చయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం ఆ సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్ష, ఉపాధ్యక్షుడిగా చేకూరి నరేష్, భూమా నరేందర్ రెడ్డిని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో షేక్ నాగులమీరా, నందిరెడ్డి శివరామకృష్ణారెడ్డి, ప్రసాద్, సైదులు, శివాజీ, నర్సింహారెడ్డి, శంకర్, కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

9న జిల్లా మహాసభ

హుజూర్‌నగర్ : తెలంగాణ ఆర్‌ఎంపీ, పీఎంపీ, గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సూర్యాపేటలో ఈనెల 9న నిర్వహించే 11వ జిల్లా మహాసభను జయప్రదం చేయాలని ఆ సంఘం నాయకులు కోరారు. బుధవారం స్థానిక టౌన్ హాల్‌లో నిర్వహించిన ఆ సంఘం సమావేశంలో వారు మాట్లాడారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు పాల్గొన్నారు.

బాబు జగ్జీవన్‌రామ్‌కు ఘన నివాళి



మఠంపల్లిలో జగ్జీవన్‌రామ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే సైదిరెడ్డి



హుజూర్‌నగర్ : జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఆర్డీఓ వెంకారెడ్డి, తదితరులు



కోదాడరూరల్ : జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఆర్డీఓ కిషోర్‌కుమార్



గరిడేపల్లిలో బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ, ఎస్ఐ



నేరేడుచర్ల : నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, తదితరులు



కోదాడఅర్బన్ : బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న చైర్‌పర్సన్ వనపర్తి శిరీష

మఠంపల్లి : మండల కేంద్రంలో బాబు జగ్జీవన్‌రామ్ జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ జీవితం అందరికి ఆదర్శనీయమన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ పార్వతి కొండానాయక్, జెడ్పీటీసీలు జగన్‌నాయక్, నర్సయ్య, సర్పంచ్ మన్నెం శ్రీనివాసరెడ్డి, ఎంపీడీఓ జానకిరాములు, గుండా బ్రహ్మారెడ్డి, ఇరుగు పిచ్చయ్య, రామచంద్రయ్య, సైదమ్మ, మట్టయ్య, సైదయ్య, ప్రసాద్ పాల్గొన్నారు.

ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో..

కోదాడఅర్బన్ : కోదాడలో భారత ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ 116వ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహం ముందు ఉన్న జగ్జీవన్ రామ్ విగ్రహానికి మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీషాలక్ష్మీనారాయణ పూలమాల వేసి నివాళులర్పించారు. ఆమె వెంట టీఆర్ఎస్ నాయకులు వనపర్తి లక్ష్మీనారాయణ, కౌన్సిలర్లు ఉన్నారు.

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో..

ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి చింతా బాబు, కోదాడ పీఏసీఎస్ చైర్మన్ ఆవుల రామారావు, మాజీ సర్పంచ్ పి.సత్యబాబు, కౌన్సిలర్లు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలతో నివాళులర్పించారు. అలాగే ఎంఆర్‌పీఎస్, ఎంఎస్‌పీ, ఏఐఎఫ్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఏపూరి రాజు, రాము, అంజనేయులు, సత్యరాజు, తదితరులు పాల్గొన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో..

టీఎస్‌యూటీఎఫ్, కోదాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్‌రామ్ జయంతి నిర్వహించారు. యుటీఎఫ్ నాయకులు శ్రీనివాసరెడ్డి, నాగేశ్వరరావు, బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు నాగార్జున, శరత్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

బడుగుల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్‌రామ్

కోదాడరూరల్ : బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ అని ఎంపీపీ చింత కవితారాధారెడ్డి అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భారత ఉప ప్రధానిగా అయన చేసిన సేవలు మరువలేనివన్నారు. ఎంపీడీఓ విజయశ్రీ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

ఆర్డీఓ కార్యాలయంలో..

ఆర్డీఓ కార్యాలయంలో బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి ఆర్డీఓ లక్కినేని కిషోర్‌కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.

మునగాల : స్వాతంత్ర్య సమరయోధుడు, భారత తొలి ఉప ప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ 116వ జయంతిని బుధవారం మండలంలోని పలు గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ ఎలక బిందు, ఎంపీడీఓ బి.వెంకటేశ్వర్లు, గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారిణి దేవబత్తిని లలితాదేవి, కలకోవలో సర్పంచ్ కొంపెల్లి సుజాత, మాజీ సర్పంచ్ చిర్రా శ్రీనివాస్, ఫీల్డు అసిస్టెంట్ దొడ్డారపు నాగేశ్వరరావు, రేపాలలో వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధికార ప్రతినిధి పేరెల్లి బాబు తదితరులు పాల్గొన్నారు.

చిలుకూరు : మండల కేంద్రంలోని హరిజనవాడలో మాజీ ఉప ప్రధాని జగ్జీవన్ రామ్ జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ బండ్ల ప్రశాంతీకోటయ్య, జెడ్పీటీసీ బొలిశెట్టి శిరీషానాగేంద్రబాబు, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు జానిమియా, తహసీల్దార్ రాజేశ్వరి, ఎంపీడీఓ ఈదయ్య, ఎంపీఓ పాండుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

నడిగూడెం : మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం దివంగత భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ యాతాకుల జ్యోతి, జెడ్పీటీసీ బాణాల కవిత, ఎంపీడీఓ యం.యర్రయ్య, ఎంపీఓ లింగారెడ్డి, మహాజన సోషలిస్టు పార్టీ మండల కన్వీనర్ మోష, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు అభిమన్యు, నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ : కేంద్ర మాజీ మంత్రి బాబు జగ్జీవన్ రామ్ జయంతిని బుధవారం హుజూర్‌నగర్‌లోని పలుచోట్ల ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ వెంకారెడ్డి, టౌన్ హాల్లో కౌన్సిలర్ శ్రవణ్‌కుమార్, బీజేపీ కార్యాలయంలో అసెంబ్లీ కన్వీనర్ వేముల శేఖర్‌రెడ్డి జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని వేపలసింగారంలో బుధవారం బాబు జగ్జీవన్‌రామ్ జయంతిని గ్రామానికి చెందిన డిప్యూటీ తహసీల్దార్ చడపంగు రాజశేఖర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ యూత్ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

నేరేడుచర్ల : బాబు జగ్జీవన్ రామ్ జయంతిని నేరేడుచర్ల పట్టణం, మండలంలోని పలు గ్రామాలతో పాటు ప్రభుత్వ కార్యాలయాలు, దళిత సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, ఎంపీపీ లకుమళ్ల జ్యోతి, మార్కెట్ కమిటీ చైర్మన్ నాగండ్ల శ్రీధర్, మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీలతారెడ్డి, కమిషనర్ వెంకటేశ్వర్లు, ఎంపీఓ విజయకుమారి, కౌన్సిలర్ ప్రకాశ్, నాయకులు ధనుంజయ నాయుడు, పల్లయ్య, కరుణాకర్, నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

మోతె : మండల పరిధిలో రాఘవాపురం గ్రామంలో బుధవారం భారత ఉప ప్రధానమంత్రి డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ జయంతిని అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ గుండాల గంగులు, పోతయ్య, అంగన్‌వాడీ కార్యకర్త పార్వతి, వీరయ్య, విక్రం, క్రాంతి, మధు, భరత్, వెంకటేష్ పాల్గొన్నారు.

గరిడేపల్లి : మండల కేంద్రంలో మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎంపీపీ పెండెం సుజాతాశ్రీనివాస్‌గౌడ్, ఎస్ఐ కొమిరెడ్డి కొండల్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు త్రిపురం అంజన్‌రెడ్డి, సర్పంచ్ సీతారాంరెడ్డి, మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్‌గౌడ్, కొత్తపల్లి రవి, నాయకులు త్రిపురం సుధాకర్‌రెడ్డి, యాకుబ్, రామస్వామి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



హుజూర్‌నగర్‌రూరల్ : నివాళులర్పిస్తున్న డిప్యూటీ తహసీల్దార్ రాజశేఖర్, గ్రామస్తులు



మునగాల గ్రామ పంచాయతీ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న సర్పంచ్ ఉపేందర్



చిలుకూరు : నివాళులర్పిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ, తహసీల్దార్, తదితరులు



నడిగూడెంలో జగ్జీవన్ రామ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ జ్యోతి, తదితరులు

డ్రెయినేజీ పనులు ప్రారంభం

హుజూర్‌నగర్ : పట్టణంలోని 16వ వార్డులో రూ.5 లక్షల వ్యయంతో చేపట్టిన డ్రెయినేజీ నిర్మాణ పనులను బుధవారం ఆ వార్డు కౌన్సిలర్ కె.విజయలక్ష్మి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ నాయకుడు యరగాని నాగన్న, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

హుజూర్‌నగర్ : పట్టణంలోని ఎండీఆర్ హైస్కూల్‌లో బుధవారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వైద్య పరీక్షలు చేసి మందులు అందించారు. కార్యక్రమంలో డాక్టర్ రాకేష్‌కుమార్, స్కూల్ చైర్మన్ మేరెడ్డి దామోదర్ రెడ్డి, హెచ్ఎం ఎస్.భూపాల్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు

విద్యుత్ లైన్లు సరిచేయించుకోవాలి

నేరేడుచర్ల : పంటపొలాల్లో కిందికి వేలాడుతున్న విద్యుత్ లైన్లను సరి చేయించుకోవాలని నేరేడుచర్ల ట్రాన్స్‌కో ఏఈ పందిరి శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో కోరారు. ప్రస్తుతం వరి కోతలు ప్రారంభమైనందున కిందికి వేలాడుతున్న విద్యుత్ వైర్లతో కోత మిషన్ల ద్వారా ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, తప్పని సరిగా విద్యుత్ లైన్లు సరి చేయించుకోవాలన్నారు.

వైభవంగా అయ్యప్ప జన్మదినోత్సవం



అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్ వనపర్తి శిరీషాలక్ష్మీనారాయణ

కోదాడఅర్బన్ : కోదాడలోని అయ్యప్పస్వామి దేవాలయంలో అయ్యప్ప స్వామి జన్మదినం (ఉత్తర నక్షత్రం) సందర్భంగా బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి అభిషేకం, పడిపూజ అనంతరం ఆలయ ప్రాంగణంలో ఉత్సవమూర్తుల ఊరేగింపు నిర్వహించారు. అనంతరం అఖిలభారత అయ్యప్ప దీక్షా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీషాలక్ష్మీనారాయణ ప్రారంభించారు. కార్యక్రమంలో గురుస్వాములు, తదితరులు పాల్గొన్నారు.

అర్హులకే ఇళ్లు కేటాయించాలి

చిలుకూరు : మండంలోని బేతవోలులో నిర్మించిన 60 డబుల్ బెడ్ రూం ఇళ్లను అర్హత కలిగిన వారికే కేటాయించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. బుధవారం చిలుకూరులో ఆయన విలేకరులతో మాట్లాడారు. అధికారులురాజకీయ ఒత్తిళ్లకు గురికాకుండా లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా చేయాలన్నారు.

ప్రశ్నించే గొంతుకను నొక్కుతున్న ప్రభుత్వం



కోదాడఅర్బన్ : రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న బీజేపీ నాయకులు



హుజూర్‌నగర్‌లో ఆందోళన చేస్తున్న బీజేపీ నాయకులు

హుజూర్‌నగర్ : బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రశ్నించే గొంతులను నొక్కుతుందని బీజేపీ హుజూర్‌నగర్ నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ వేముల శేఖర్‌రెడ్డి అన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపీ బండి సంజయ్‌ని అక్రమంగా అరెస్టు చేయడాన్ని వ్యతిరేకిస్తూ బుధవారం హుజూర్‌నగర్‌లో బీజేపీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బండి సంజయ్ అక్రమ అరెస్టు ప్రభుత్వ పిరికిపంద చర్య అని అన్నారు. బండి సంజయ్‌ని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు డి.రామరాజు, డి.మురళి, జి.గోపి, ఎం.వెంకటేశ్వర్లు, సీహెచ్.ఉమామహేశ్వరరావు, పి.నరసింహ, కె.గోపాల్, బాలు.నాయక్, కె.శంభిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అరాచకాలు సృష్టిస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వం

కోదాడఅర్బన్ : బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌ను అర్ధరాత్రి అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ బుధవారం కోదాడలోని రంగా థియేటర్ వద్ద బీజేపీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కిరాజు యశ్వంత్, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బి.కృష్ణయ్య, జిల్లా కార్యవర్గ సభ్యుడు సాతులూరి హనుమంతరావు మాట్లాడుతూ ప్రశ్నించే వారిని ఎదుర్కొలేక పోలీసులను అడ్డుపెట్టుకుని బీఆర్ఎస్ ప్రభుత్వం అరాచకాలు సృష్టిస్తుందన్నారు. కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు నకిరికంటి జగన్‌మోహన్‌రావు, పట్టణ ప్రధాన కార్యదర్శి దుగ్గి వెంకటేశ్, కె.రవికుమార్, వంగవీటి శ్రీనివాసరావు, సురేష్, మహేశ్వరి, భాగ్యలక్ష్మి, వినయ్, శంకర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

బస్టాండ్ సెంటర్‌లో..

కోదాడ బీజేపీలోని మరో వర్గం నాయకులు ఆ పార్టీ అసెంబ్లీ కన్వీనర్ కనగాల నారాయణ ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్‌లో ఆందోళన చేపట్టారు. కార్యక్రమంలో బీజేపీ నాయకురాలు నూనె సులోచన, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ బండి సంజయ్ అరెస్టు అక్రమం

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపీ బండి సంజయ్ అరెస్టు అక్రమమని బీజేపీ జిల్లా కార్యదర్శి తోట శేషు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్ కోసం పోరాడుతున్న బండి సంజయ్‌ని పోలీసులు అరెస్టు చేయడం హేయమైన చర్య అని తెలిపారు.

నిరుద్యోగుల జీవితాలతో ప్రభుత్వాలు చెలగాటం



కోదాడరూరల్ : కూచిపూడితండాలో కరపత్రం ఆవిష్కరిస్తున్న వరప్రసాద్‌రెడ్డి

కోదాడరూరల్ : సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్నందున కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్ రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని కూచిపూడితండాలో ఆయన హాథ్‌సే హాథ్ జోడో యాత్రను ప్రారంభించి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ హయాంలోనే గిరిజనులకు మేలు జరిగిందని గుర్తు చేశారు. బీఆర్ఎస్, బీజేపీలు పేపర్ లీకేజీలతో విద్యార్థులు, నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నాయని ఆరోపించారు. కార్యక్రమంలో అనంతరామయ్య బదావత్ హాజీ, బదావత్ దుబ్లా, భాస్కర్‌రావు, ముకుందా, అర్జున్, విజయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం

కోదాడరూరల్ : రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు వంగవేటి రామారావు అన్నారు. బుధవారం పట్టణ పరిధిలోని కొమరబండలో నిర్వహించిన గడప గడపకు హాథ్‌సే హాథ్ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల కరపత్రాలను పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో పీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరి అవుదొడ్డి ధనమూర్తి, మాజీ సర్పంచ్ సంపెట రవిగౌడ్, రోషయ్య, బాలకృష్ణ, రాధాకృష్ణ, సత్యం, లింగయ్య, నాగరాజు తదితరులు ఉన్నారు.

సీబీఐ, సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

హుజూర్‌నగర్ : పేపర్ లీకేజీపై సీబీఐ, సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.చందర్‌రావు కోరారు. బుధవారం పట్టణంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. టీఎస్‌పీఎస్‌సీ బోర్డు ప్రక్షాళన చేసిన తర్వాతనే గ్రూప్ పరీక్షల తేదీలను ప్రకటించాలని డిమాండ్ చేశారు. పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో ఈనెల 6న తలపెట్టిన టీఎస్‌పీఎస్‌సీ కార్యాలయ ముట్టడిని విద్యార్థులు, నిరుద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

ఎంఎస్సీ చైర్మన్‌కు సన్మానం

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ దొంతగాని లక్ష్మమ్మను టీయూడబ్ల్యూజే (ఐజేయూ) ఆధ్వర్యంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కోల నాగేశ్వరరావు బుధవారం పట్టణంలో సన్మానించారు. కార్యక్రమంలో ఆ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

ఐకేపీ కేంద్రాలు ప్రారంభించాలి

మునగాల : యాసంగి వరి ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం వెంటనే ఐకేపీ కేంద్రాలను ప్రారంభించాలని కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు బచ్చు అశోక్ బుధవారం ఒక ప్రకటనలో కోరారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడంతో మధ్య దళారులు రైతులను దోచుకుంటున్నారని అన్నారు. దొడ్డురకం ధాన్యం పండించిన రైతులు కొనుగోలు కేంద్రాల వద్ద పదిహేను రోజులు ధాన్యాన్ని ఆరబోస్తు ఎదురు చూస్తున్నారని తెలిపారు.

బూరుగడ్డలో కొనసాగుతున్న అధ్యయనోత్సవాలు

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని బూరుగడ్డలో ఉన్న శ్రీశాల్మలీకంద ఆదివరాహ లక్ష్మీనర్సింహ వేణుగోపాలస్వామి ఆలయంలో తిరుకల్యాణ అధ్యయనోత్సవాలను అర్చకులు బుధవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం సుప్రభాతసేవ, స్వామి అమ్మవార్లకు ఆరాధన, మంగళాశాసనం, శాత్తుమురై, మాధ్యాహ్నిక ఆరగింపు సాయంత్రం ఆరాధన, విశ్వక్సేన పూజ, రక్షాబంధనం, వాసుదేవ పుణ్యాహవచనం, పాలికాస్థాపన, ధ్వజపట ఆరాధన, పుణ్యాహవచనం తీర్థప్రసాద వినియోగం కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఆలయ ఈఓ ఎంపీ లక్ష్మణరావు, ఆలయ చైర్మన్ గండు సైదులు, ధర్మకర్తలు సురభికుషల్, పవన్‌కుమార్, గురవయ్య, రామకృష్ణ, మట్టపల్లి, అంజమ్మ, అర్చకులు శ్రీనివాసాచార్యులు, అనంతరచార్యులు, మనోహరచార్యుపాల్గొన్నారు.

శాస్త్రోక్తంగా నిత్యకల్యాణం

మఠంపల్లి : ప్రసిద్ధి గాంచిన మట్టపల్లి దేవాలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కల్యాణాన్ని బుధవారం అర్చకులు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో సుప్రభాతసేవ, నిత్యహోమం, నిర్వహించారు. అనంతరం స్వామి, అమ్మవార్లకు అష్టోత్తర సహస్త్ర నామార్చన, కుంకుమార్చనలు చేపట్టారు. అదేవిధంగా నూతన పట్టు వస్త్రాలతో స్వామి అమ్మవార్లను వధూవరులుగా అలంకరించి ఎదుర్కొళ్ల మహోత్సవాన్ని సంవాదాన్ని రసవత్తరంగా రక్తికట్టించారు. అనంతరం కల్యాణోత్సవంలో భాగంగా విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనము, రక్షాబంధనం, రుత్విగ్వరనం, పంచగవ్యప్రాశన, మధుపర్కపూజ, మాంగల్యధారణ నిర్వహించారు. అనంతరం నీరాజన మంత్రపుష్పాలతో మహానివేదన గావించి భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఆలయ అనువంశిక చైర్మన్ చెన్నూరు విజయ్ కుమార్, ఈఓ నవీన్, అర్చకులు తూమాటి రామాచార్యులు, పద్మనాభాచార్యులు, మంగాచార్యులు, లక్ష్మీనరసింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పాల్గొన్నారు.

మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్



ఎర్రవరంలో ఇఫ్తార్ విందు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

కోదాడరూరల్ : మైనార్టీల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఎర్రవరంలో కోఆప్షన్ సభ్యుడు ఉద్దండు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొని మాట్లాడారు. హిందు ముస్లింల ఐక్యతకు ఇఫ్తార్ విందులు దోహదపడతాయన్నారు. ముస్లింల అభివృద్ధి, సంక్షేమానికి అనేక పథకాలు ప్రవేశపెట్టిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ చింత కవితారాధారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నలజాల శ్రీనివాసరావు, మందలపు శేషు, వెంకటేశ్వర్లు, రహీం, నిజాం, వరదారావు ఉన్నారు.

నడిగూడెంలో ఇఫ్తార్ విందు

నడిగూడెం : మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో బుధవారం రాష్ట్ర సచివాలయ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి యూసుఫ్ ఆధ్వర్యంలో ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ముస్లిం పెద్దలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వైద్యశిబిరం ఏర్పాటు అభినందనీయం


- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి



మఠంపల్లిలో గుండె వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సైదిరెడ్డి

మఠంపల్లి : ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సర్పంచ్ మన్నెం శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో స్థానిక సాగర్ సిమెంట్స్ సౌజన్యంతో అపోలో వైద్య బృందంచే ఏర్పాటు చేసిన ఉచిత గుండె వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ పార్వతీకొండానాయక్, జెడ్పీటీసీలు జగన్‌నాయక్, నరసయ్య, సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, సాగర్ సిమెంట్స్ డీజీఎం హరిదాస్, ఎంపీడీఓ జానకిరాములు, గుండా బ్రహ్మారెడ్డి, ఇరుగు పిచ్చయ్య, రామచంద్రయ్య, ఎంపీటీసీలు సైదమ్మ, లక్ష్మి, సైదాకుమారి, అపోలో వైద్యశాల గుండె వైద్యుడు కరుణాకర్, శ్రీనివాసరెడ్డి, పీహెచ్‌సీ డాక్టర్ సుధాకర్‌నాయక్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా చైతన్య యాత్ర పోస్టర్ ఆవిష్కరణ



హుజూర్‌నగర్‌లో ప్రజా చైతన్య యాత్ర పోస్టర్ ఆవిష్కరిస్తున్న సీపీఐ నాయకులు

హుజూర్‌నగర్ : యాసంగి పంటకు మద్దతు ధర కల్పించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అధికారులను కోరారు. కేంద్ర ప్రభుత్వ ఫాసిస్ట్ విధానాలను నిరసిస్తూ ఈనెల 14 నుంచి సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహించే ప్రజా చైతన్యయాత్ర వాల్ పోస్టర్‌ను బుధవారం హుజూర్‌నగర్‌లోని ఆ పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు యల్లావుల రాములు, జిల్లా కార్యవర్గ సభ్యుడు కంబాల శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్, నాయకులు మామిడి వెంకన్న, జక్కుల రమేష్, ఇందిరాల వెంకటేశ్వర్లు, సైదులు, వెంకట్ రెడ్డి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికి సీపీఐని జయప్రదం చేయాలి

కోదాడఅర్బన్ : ఈ నెల 14 నుంచి మే 14 వరకు దేశ వ్యాప్తంగా నిర్వహించే ఇంటింటికి సీపీఐ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. బుధవారం కోదాడలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన రూరల్ మండల కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో సీపీఐ నాయకులు మేకల శ్రీనివాసరావు, బత్తినేని హనుమంతరావు, బొల్లు ప్రసాద్, పోతురాజు సత్యనారాయణ, కంబాల స్వామి, కోటేశ్వరరావు, కాటంరాజు తదితరులు పాల్గొన్నారు.

మఠంపల్లి : మండల కేంద్రంలో జన చైతన్య యాత్ర ప్రచార పోస్టర్లను సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు బుధవారం ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా, మండల నాయకులు కంబాల శ్రీనివాస్, అమరారపు పున్నయ్య, దాశరథి రామకృష్ణ, చాంద్, చిన్నజాన్, జలాలుద్దీన్, చిన్నమస్తాన్ అలీ, సయ్యద్, నాగుల్ మీరా తదితరులున్నారు.